

ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీలో పాల్గొన్న అదిలాబాద్ ఎంపి గోడం నగేష్, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎమ్మెల్యే కోవ లక్ష్మి

# ప్రతి పేదవానికి ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

### ఆదిలాబాద్ ఎంపి గోడం నగేష్

**ఆసిఫాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త :** ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆదిలాబాద్ ఎంపి గోడం నగేష్ అన్నారు. శనివారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రైతువేదికలో ఆసిఫాబాద్ ఎంపిడిఓ శ్రీనివాస్ అధ్యక్షతన మండలంలోని పివిటిజి లబ్ధిదారులకు పిఎం జన్మన్ కింద నిర్వహించిన ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపకలెక్టర్ దీపక్ తివారి, స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయనకు జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎంపి మాట్లాడుతూ ప్రస్తుత విడతలో ఇళ్లు రానివారికి కూడా భవిష్యత్తులో అందించడం జరుగుతుందన్నారు. పివిటిజిల అభివృద్ధి కోసం వారి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో ఇప్పటికే మల్టీపర్పస్ సెంటర్లను ఏర్పాటు చేశామని వివరించారు.

# ఓటరు లిస్టులో తప్పొప్పులపై అప్రమత్తంగా ఉండండి

### పిసిసి ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ పులిపాటి రాజేష్‌కుమార్

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** ఓటరు లిస్టు తప్పొప్పులపై అప్రమత్తంగా ఉండాలని టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ పులిపాటి రాజేశ్‌కుమార్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామపంచాయతీ ఎన్నికలపై ప్రజలను చైతన్య పరిచి ప్రతి ఒక్కరిని పోలింగ్ స్టేషన్‌కు వచ్చేలా ప్రోత్సహించి ఓటింగ్ శాతం పెంచాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు సంబంధించి రిజర్వేషన్స్ ఖరారు చేయుటకు పంచాయతీ రాజ్ మార్గదర్శకాలు జిఓ 46 ద్వారా విడుదల చెయ్యడం జరిగిందని ఆయన వివరించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల అనుగుణంగా జిల్లాలలో ప్రతి వార్డ్ ఆఫీసులలో నూతన ఓటర్ల లిస్ట్ ప్రచురించబడినది. ప్రతి గ్రామాలలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ ఓటర్స్ లిస్ట్ సరిగ్గా ఉన్నాయా లేదా సరిచూసుకోవాలని కోరారు. దేశమంతటా ఓటు చోరీ చర్చ జరుగుతున్న సమయంలో మన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎలాంటి పొరపాటులు జరగకుండా నిరంతరం అప్రమంతంగా ఉంది చూసుకోవాలనీ అన్నారు. అలాగే రిజర్వేషన్స్ ఖరారులో కూడా ఎటువనాటి లోపాలు జరగకుండా కాంగ్రెస్ నాయకులు అధికారులకు సహకరించాలని ఏదైనా పొరపాటు ఉంటే వాటిని టిపిసిసి దృష్టికి తీసుకొద్దామని తెలిపారు.

# 9 మంది నాన్‌కేడర్ ఎస్‌పిల బదలీ

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో మరోసారి బద లీలు జరిగాయి. శుక్రవారం 32 మంది ఐపిఎస్ అధికారులను బదలీ చేసిన సర్కారు శనివారం తొమ్మిది మంది నాన్ కేడర్ ఎస్‌పిలను బదలీ చేసింది. బదలీ అయిన వారిలో పెద్దపల్లి డిసిపిగా వున్న పుల్లా కరుణాకర్‌ను నిఘా విభాగానికి, టాస్క్‌ఫోర్స్ డిసిపిగా వున్న సుధీంద్రను సైబరాబాద్ ఎస్‌పిబిలో నియమించి ఇక్కడ వున్న సాయిశ్రీని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో నియమించారు. ఎసిబిలో వున్న శివరాంను నిఘా విభాగానికి, ట్రాన్స్‌కోలో వున్న జగదీశ్వర్ రెడ్డిని నిఘా విభా గానికి, సిటీ సైబర్ క్రైం డిసిపిగా వున్న ధార కవితను వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపిగా బదలీ చేశారు. నిఘా విభాగంలో వున్న రవీందర్ బాబును గ్రేహౌండ్స్‌కు, హైడ్రాలో వున్న అశోక్‌కుమార్‌ను సిఐడిలో నియమించారు. రాచకొండ క్రైం విభాగంలో వున్న అరవిందబాబును హైదరాబాద్ సిటీ సైబర్‌క్రైం డిసిపిగా బదలీ చేశారు. ఈ బదలీలలో ట్విస్ట్ ఏమిటంటే పైరసీ కేటుగాడు ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి కేసును సిటీ సైబర్‌క్రైం డిసిపి ధార కవిత పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం రవిని పోలీసు కస్టడీలో తీసుకుని విచారణ జరుగుతోంది. అతని మూడోరోజు విచారణ పూర్తి అవగానే డిసిపి ధార కవిత బదలీ అయ్యారు. కాగా ధార కవిత రెండున్నరేళ్లుగా ఇక్కడ ఉండడంతో బదలీ అయినట్లు సమాచారం. రెండేళ్లు అంతకుపైబడి ఒకేచోట కొనసాగుతున్న నాన్‌కేడర్ ఎస్‌పిలను సర్కారు బదలీ చేయడం గమనార్హం.

# రక్షిత గొడుగు విధానంలో ఎస్‌ఎల్‌బిసి సొరంగ నిర్మాణం

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త :** శ్రీశైలం ఎడమగట్టు సొరంగం నిర్మాణం టన్నెల్‌బోరింగ్ మిషన్‌తో కాకుండా రక్షిత గొడుగు పద్ధతి (ఫైప్‌రూఫ్ అం బ్రెల్లా మెథడ్) చేపట్టడానికి ప్రభుత్వం నిపుణులతో సమాలోచనలు చేస్తున్నట్లు తెలిసింది. ఎస్‌ఎల్‌బిసి సొరంగం పనుల పునరుద్ధరణ కోసం చేపట్టిన హెలీబోర్న్ ఏరియల్ ఎలక్ట్రో మాగ్నెటిక్ సర్వే సొరంగం తవ్వాల్సిన మార్గంలో ప్రమాదకరమైన మరో రెండు షీర్‌జోన్‌లు, క్వార్ట్జైట్‌రాక్ ప్రాంతాలు ఉన్నట్లు నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన వైపు 14 కి.మి సొరంగం మన్నెగూడెం ఔట్‌లెట్ వైపు తవ్విత 22కి.మిసొరంగం బలంగానే ఉన్నదని మెలీబోర్న్ సర్వేతో వెల్లడైనట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఫైప్‌రూఫ్ అంబ్రెల్లా మెథడ్ ఆచరణతో మిగితా 9.56 కిమి నిడివి కలిగిన సొరంగం పూర్తిచేయడానికి నిపుణులతో చర్చిస్తున్నట్లు తెలిసింది. మృదువైన నేల ప్రాంతంలో పై కప్పు కూలిపోకుండా ఉక్కుపైపులను టన్నెల్ సొరంగం ముఖం వాలుగా త్రిడైమన్షన్ ఫిజోమెటిక్ టార్గెట్‌గా అనేక బోర్స్‌వేసి అందులో ఉక్కుపైపులు అందులో అమర్చి గ్రౌటింగ్ చేసి ఒక రక్షిత గొడుగును ఏర్పాటు చేస్తారు. 15మీటర్ల అర్థవ్యాసంలో తవ్వి అందులో మూడు మీటర్ల మందంలో రక్షిత గొడుగు నిర్మాణం ఉంటుంది. ఫైప్ రూఫ్ అంబ్రెల్లా కింద మిగితా 9.8కిమి సొరంగం సురక్షితంగాతవ్వడానికి వీలు ఉంటుందని నిపుణులు తెలంగాణ ప్రభుత్వంకు సలహా ఇస్తున్నట్లు తెలిసింది. బలహీనమైన మృదువైన నేలు కూలిపోకుండా రక్షిత గొడుగు విధానం అడ్డకొంటుందని నిపుణులు ధీమా వ్యక్తంచేస్తున్నారు. గత ఫిబ్రవరిలో జరిగిన ప్రాణనష్టం మునుముందు జరుగదని అంచనా వేస్తున్నారు. ఫిబ్రవరి 22న సొరంగం పనులు జరుగుతున్న సమయంలో పైకప్పు కూలడంతో ఎనిమిది మంది చిక్కుకుపోగా టన్నెల్ బోరింగ్ యంత్రం పూర్తిగా ధ్వంసం అయింది. ఇద్దరి మృతదేహాల్ని మాత్రమే బయటకు తీశారు. అప్పటి నుంచి శ్రీశైలం ఎడమగట్టు కాల్వ సొరంగం పనులు నిలిచిపోయాయి. పనుల కొనసాగింపు కోసం కసరత్తు చేసిన రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక నిపుణులతో కమిటీని ఏర్పాటు చేసింది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ విధానాల్ని ఉపయోగించి డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానంలో పనులు పూర్తి చేయాలని కమిటీ సూచించింది. అందుకు అణుగుణంగా పనులు పూర్తి చేసేందుకు మంత్రివర్గం ఇటీవల ఆమోదముద్ర వేసింది. అయితే సొరంగం తవ్వాల్సిన ప్రాంతంలో పరిస్థితిని అంచనా వేసేందుకు హెలీ బోర్న్ మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వే నిర్వహించాలని నిపుణులు సిఫార్సు చేశారు. దీనితో ఎన్‌జిఆర్‌ఐ సౌజన్యంతో హెలీబోర్న్ ఏరియల్ ఎలక్ట్రో సర్వే చేశారు. ఆ సర్వే దత్తాంశంను నిపుణులు విశ్లేషిస్తున్నారు. హెలికాప్టర్ పైన ప్రయాణిస్తూ ప్రత్యేక అండర్‌స్లంగ్ ట్రాన్స్‌మిటర్ ద్వారా 24 మీటర్ల వ్యాసం కలిగిన లూప్‌తో భూమిలోకి విద్యుదయస్కాంత సంకేతాలను పంపుతూ హెలికాప్టర్‌బోర్న్ మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వే జరిపారు. విద్యుద యస్కాంతంతో భూమిలోని పరిస్థితుల్ని పరిశీలించి రిసీవర్‌కు రీడింగులను పంపగా అవి రిసీవర్ లూప్‌లో అవి నమోదైనాయి. ఆ రీడింగులను ప్రాసెస్ చేస్తూన్నారు. ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ మ్గాంలోని భూమి లో 500 మీటర్ల దిగువన ఉన్న పరిస్థితులను పరిశీలించగా రెండు

### పురాతన టిబిఎం పద్ధతుల్లో తవ్వకాలపై పునరాలోచన

### మరో రెండు ప్రమాదకరమైన షీర్‌జోన్‌లు

### డైక్ క్వార్ట్జైట్, రాక్ జోన్‌లు గుర్తింపు

ప్రమాదకరమైన షీర్ జోన్‌లు నాలాలు, ప్రధానంగా కార్ట్జైట్‌తో కూడిన కాంపాక్ట్, హార్డ్‌గ్రాన్యువల్‌రాక్ సార్సెన్ రాళ్లలో వలే సిలిసిఫైడ్ ఇసుకరేణువులు లాంటివి ఆమార్గంలో ఉన్నట్లు వారి దృష్టికి చేరింది. ఇక్కడ సొరంగం టిబిఎంతో కంటే ప్రత్యామ్నయ పద్ధతులు ఆచరించడం శ్రేయస్కరమనితెసుస్తోంది. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ప్రాజెక్టు తాజా సవరణ అంచనాలు రూ. 4,658 కోట్లకు చేరుకోనున్నాయి. 2017లో ఈ ప్రాజెక్టు సవరించిన అంచనాలను రూ.3.152.72 కోట్లకు పెంచారు.

2005లో ఈ ప్రాజెక్టుకు వైఎస్ఆర్ ప్రభుత్వం రూ.2.292 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ చేసింది. రూ.1,925 కోట్లతో 60 నెలల్లో పూర్తి చేసేలా ఢిల్లీకి చెందిన నిర్మాణ సంస్థ ప్రాజెక్టు పనులు పొందింది. శ్రీశైలం జలాశయం నుంచి 43.93 కిలోమీటర్ల పొడవుతో నిర్మిస్తున్న సొరంగం పనులు ముందడుగు పడటం లేదు. రెండు వైపుల నుంచి తవ్వకాలు చేపట్టగా ఒకవైపు 13.936 కిలోమీటర్లు, మరోవైపు 20.435 కిలోమీటర్ల మేర సొరంగం పూర్తయింది. 9.56 కిలోమీటర్ల మేర తవ్వకం చేపట్టాల్సి ఉంది."సొరంగం ప్రారంభం వైపు టన్నెల్లో 2019 నుంచి నీటి ఊట పెద్దఎత్తున వస్తోంది. కట్టడి చేయడానికి పీయూ గ్రౌటింగ్ లాంటి వాటితో ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా నియంత్రణలోకి రావడం లేదు. నాలుగేళ్ల క్రితం టన్నెల్ బోర్ మిషన్ దెబ్బతిన్నది. దాన్ని మార్చేందుకు మూడేళ్ల సమయం పట్టగా కొత్తది అమర్చి ఒకటిన్నర కిమీలు తవ్వకం చేపట్టారో లేదో మళ్లీ పాడైంది. బాగుచేసేందుకు పరికరాలకు ఆర్డర్ ఇవ్వడంలోనే కాలయాపన చోటుచేసుకుంది. దీనికితోడు విద్యుత్ బిల్లుల చెల్లింపులు సక్రమంగా లేక సరఫరాను పలుమార్లు నిలిపివేయడం, సీపేజీ సమస్యలతో టన్నెల్ బోర్ మిషన్ మునిగిపోవడం లాంటి సమస్యలు ఈ ప్రాజెక్టుకు శాపమయ్యాయి. శ్రీశైలంజలాశయం నుంచి భూగర్భ సొరంగం ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాకు 30 టిఎంసి లను తరలించి మూడు లక్షల ఎకరాలకు సాగునీటిని, ప్రాజెక్టు మార్గంలోని గ్రామా లకు తాగునీటిని అందించాలనేది లక్ష్యం. టన్నెల్ బోర్ మిషన్ యంత్రం ద్వారా సొరంగం తవ్వకం చేపట్టగా సాంకేతిక సమస్యలతో ముందడుగు పడటం లేదు. ఇప్పటికి 6 సార్లు ప్రాజెక్టు పనుల పూర్తికి ప్రభుత్వం గడువు పొడిగించింది. తాజా గడువు మళ్ళీపెంచారు.

# కొత్త బస్ డిపోలు, ఆధునిక డిపోల నిర్మాణం

### ఆధునికీకరణ, విస్తరణ పనులకు నిధుల కేటాయింపు

### 39 ప్రాంతాల్లో రూ.209 కోట్లను ఖర్చు చేయనున్న ఆర్‌టిసి

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న బస్ డిపోలతోపాటు బస్ డిపోల ఆధునికీకరణ, పాత బస్‌స్టేషన్ల పునర్నిర్మాణం కోసం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిధులను ఖర్చు చేయనుంది. అందులో భాగంగా రెండు చోట్ల కొత్తగా బస్ డిపోలు, పలు ప్రాంతాల్లో ఆధునిక బస్‌డిపోల నిర్మాణంతోపాటు పాత బస్‌స్టేషన్ల పునర్నిర్మాణం, ఆధునికీకరణ, విస్తరణ పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. అందులో భాగంగా రాష్ట్రంలోని 39 ప్రాంతాల్లో రూ.209.44 కోట్లను ఖర్చు చేయనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 97 బస్‌డిపోలు ఉన్నాయి. అవికాకుండా ఇప్పుడు కొత్తగా ఏటూరు నాగారం, పెద్దపల్లిలో కొత్తడిపోలు రానున్నాయి. వాటితోపాటు మంథని, హుజూర్‌నగర్, కోదాడ, ములుగు, కాళేశ్వరం, మధిరలో ఆధునిక బస్‌స్టేషన్లలను నిర్మించనున్నారు. కాళేశ్వరం మినహా ఏడు చోట్ల నిర్మాణం పనులు ఇప్పటికే మొదలయ్యాయి.

ఏటూరు నాగారంలో రూ.5.91 కోట్లతో 3.79 ఎకరాల్లో బస్‌డిపో నిర్మాణ పనులకు సంబంధించిన పనులు ప్రారంభం కాగా.. ప్లింత్ బీమ్ పనులు కొనసాగుతున్నాయి. ములుగులో పాత బస్టాండ్‌ను కూల్చి కొత్తగా బస్టాండ్ నిర్మాణం కోసం రూ.4.8 కోట్లతో పనులు మొదలుపెట్టారు. మంథనిలో రూ.89 లక్షలు, కాళేశ్వరంలో ఆధునిక బస్‌స్టేషన్ కోసం రూ.3.71 కోట్లు కేటాయించారు. మధిరలో రూ.9.40 కోట్లతో 2.2 ఎకరాల్లో ఆధునికంగా నిర్మాణం చేపట్టనున్నారు. హుజూర్‌నగర్‌లో 4.12 ఎకరాల్లో రూ.3.52 కోట్లతో నిర్మించనున్న బస్‌స్టేషన్‌కు వర్క్ ఆర్డర్ జారీ అయినట్టు తెలిసింది. పెద్దపల్లిలో రూ.11.04 కోట్లతో 4.78 ఎకరాల్లో కొత్త డిపో నిర్మించనున్నారు. కోదాడలో రూ. 16.89 కోట్లతో 5.58 ఎకరాల్లో నిర్మిం చాల్సిన బస్‌స్టేషన్‌కు డిజైన్‌ను ఖరారు చేయాల్సి ఉంది. అశ్వారావు పేటలో శాటిలైట్ బస్‌డిపో రానుంది. మహ బూబ్‌నగర్‌లో రూ.15 కోట్లతో ఆధునిక బస్‌స్టేషన్ నిర్మించనున్నారు. నాగర్ కర్నూల్, రంగారెడ్డి జిల్లా మాడ్గుల్, భూపాలపల్లి జిల్లా రేగొండలో బస్‌స్టేషన్లను నిర్మించనున్నారు. నిజామాబాద్‌లో ఉన్న బస్‌స్టేషన్‌ను ఆధునీకరించనున్నారు. వేములవాడ, ఘన్‌పూర్, గంగాధర, మునుగోడు, కథలాపూర్, పాల్వంచ, గోదావరిఖని, మర్రిగూడ, గూడూరు బస్టాండ్లలో పునర్నిర్మాణం పనులు చేపట్టనున్నారు.

# రాష్ట్రానికి రెండు మినరల్ రీసెర్చ్ సెంటర్లు

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రెండు మినరల్ రీసెర్చ్ సెంటర్ల ఏర్పాటుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇండియాలోనే అత్యవసరంగా కావాల్సిన కీలక ఖనిజాలపై జరగనున్న ఏడు రీసెర్చ్ సెంటర్లను కేంద్ర ఏర్పాటు చేస్తోంది. వాటిల్లో రెండు రీసెర్చ్ సెంటర్లను రాష్ట్రంలో ఏర్పాటు చేయనుంది. ఈ రెంటిలో ఒకటి ఐఐటి హైదరాబాద్ కాగా, మరొకటి రాష్ట్రంలోని హాకింపేట్‌లో గల నాన్స్ ఫామ్స్ టెక్నాలజీ డెవెలప్‌మెంట్ సెంటర్‌లో క్రిటికల్ మినరల్ రీసెర్చ్ సెంటర్లను ఏర్పాటు చేస్తోంది. ఈ ప్లాన్‌లో భాగంగానే దేశవ్యాప్తంగా 7 సెంటర్స్ ఫర్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తోంది. ఐఐటీలు, సైన్స్ ఇన్‌స్టిట్యూట్లతో కలిసి హార్డ్‌కోర్ సీసెర్చ్ చేయనుంది. దేశ భద్రత, ఎనర్జీ భద్రత, స్పేస్ రంగాలు వంటి మల్టీ బిలియన్ డాలర్ టెక్ రంగాల్లో ముందుకు వెళ్లాలంటే, ఈ రిసెర్చ్ సెంటర్లు ఎంతో అవసరమనే వీటిని ఏర్పాటు చేస్తోంది.

# భూ భారతితో ప్రతి రైతుకూ హక్కు

### రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రతీ రైతులకు తమ తమ భూములపై హక్కు కలించేందుకే తెలంగాణ ప్రభుత్వం భూ భారతిని తీసుకొచ్చిందని రైతు కమిషన్ రాష్ట్ర చైర్మన్ కోదండరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చేసిన దాష్టికాల వల్ల భూ సమస్యలతో రైతులు సతమతమయ్యారని విమర్శించారు. ఈ మేరకు ఒక ప్రకటనలో తాము తీసుకొచ్చిన భూభారతి చట్టం అమలు విషయంలో చేసిన ఆరోపణలు నిరాధారమని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి సమస్యల పరిష్కారానికి మార్గం లేక కోర్టుల చుట్టూ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని తెలిపారు. ధరణి పేరుతో రాష్ట్ర రైతాంగానికి సంబంధించిన భూ రికార్డులు, ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతా నంబర్లను ఓ అమెరికా కంపెనీకి అప్పగించారని చెప్పారు. సాదాబైనామా దరఖాస్తులను స్వీకరించి, అప్పటి ప్రభుత్వం పరిష్కారాన్ని గాలికి వదిలేస్తే, తమ ప్రభుత్వం భూ భారతిలో ఈ విషయాన్ని చేర్చడమే కాక, హైకోర్టు స్టే ఎత్తివేసేలా కృషి చేసి సాదా బైనామా క్రమబద్ధీకరణ ప్రక్రియను ప్రారంభించిందన్నారు. ప్రైవేట్ చేతుల్లో ఉన్న ధరణి పోర్టల్ ను ప్రభుత్వ రంగ సంస్థ ఎన్ఐసీకి అప్పగించిందన్నారు. ధరణి స్థానంలో భూ భారతి చట్టం తెచ్చి రైతాంగం వద్దకే రెవెన్యూ అధికారులను పంపి దరఖాస్తులు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. భూ పరిపాలన వ్యవస్థను బలోపేతం చేయడానికి గ్రామ స్థాయిలో గ్రామ పరిపాలన అధికారులను, మండల స్థాయిలో లైసెన్స్ సర్వేయర్లను నియమించిందని, గత 6 నెలల్లో భూ భారతి అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందన్నారు. తమ కార్యాలయానికి ఇప్పటివరకు వచ్చిన 3వేల మంది రైతులకు పరిష్కార మార్గాలు సూచించి స్థానిక రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు.

# ఐ బొమ్మ రవి పైరసీపై ముగిసిన మూడో రోజు కస్టడీ విచారణ

### విదేశీ లావాదేవీలపై పోలీసుల ఆరా

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా అనేక భాషల సినిమాలు, ఒటిటి కంటెంట్లను పైరసీ చేసి, బెట్టింగ్ యాప్‌లతో జతకట్టి కోట్ల రూపాయలు సంపాదించిన ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి మూడో రోజు కస్టడీ శనివారం ముగిసింది. కోర్టు ఆదేశాలతో రవిని ఐదు రోజుల కస్టడీ విచారణ కోసం గురువారం సిసిఎస్ పోలీసులు అదుపులోకి తీసు కోవడం తెలిసిందే. ఈ విచారణ సోమవారం వరకు కొనసాగ నుండడం విదితమే.



కాగా మూడో రోజు విచారణలో రవి గోల్‌మాల్ వ్యాపారంలో విదేశాలో జరిగిన లావాదేవీలతో పాటు అక్కడ ఇతనితో జతకట్టిన ఏజెంట్లు, బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకుల గురించి పోలీసులు ఆరా తీశారు. సైబర్ నేరాలకు ఐ బొమ్మ సైట్‌ను నేరగాళ్లు ఏ విధంగా తమకు అనుకూలంగా మలచుకున్నారు...? సినిమాల ను ఎక్కడి నుంచి డౌన్‌లోడ్ చేసుకునేవాడు...? ఏ ఏ వెబ్‌సైట్లలోకి అప్‌లోడ్ చేసేవాడు...? ఇందు కు అనుసరించిన పద్ధతులు ఏమిటీ...? ఈ క్రమంలో విదేశాల్లో రవికి వున్న ఆస్తుల విలువ ఎం త...? వీటికి ఆయా దేశాలలో రక్షణగా వున్న వారు ఎవరు...? ఈ నేపథ్యంలో ఆయా దేశాలలో ఇతని నెట్‌వర్క్ ఏ ఏ ప్రాంతాలకు విస్తరించి వుంది...? ఇందులో వున్న వారు ఎవరు..? వం టి అంశాలను సిసిఎస్ అధికారులు రవి నుంచి అడిగి తెలుసుకున్నారు. మూడవ రోజు విచారణ కూడా ఆరు గంటల పాటు సాగింది. ఈ విచార ణలో సిటీ కొత్వాల్ సజ్జన్నార్ పాల్గొని, రవిని కొన్ని ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. కాగా విచారణ సందర్భంగా రవి పోలీసులను ముప్పతిప్పలు పెట్టినట్లు తెలిసింది. ఒకదానికి మరోదానికి పొంతనలేకుండా సమాధానాలు ఇచ్చినట్లు తెలిసింది.

# ఐ బొమ్మ గోల్‌మాల్ వ్యవహారంలో రంగంలోకి దిగిన సిఐడి

### సిటీ పోలీసుల నుంచి వివరాలు కోరిన వైనం

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన ఐ బొమ్మ గోల్‌మాల్ వ్యవహారంలో సిఐడి రంగంలో దిగింది. దేశ వ్యాప్తంగా అనేక భాషలకు చెందిన సినిమాలను, ఒటిటి కంటెంట్లను పైరసీ చేసి వాటిని బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులకు అమ్ముకున్న ఐ బొమ్మ ని ర్వాహకుడు ఇమ్మడి రవిని సిటీ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేయడం తెలిసిందే. మొదట సినిమాలను, ఒటిటి కంటెంట్లను మాత్రమే ఇతను పైర సీ చేసినట్లు భావించగా ఆ తరువాత ఇందులో బెట్టింగ్ యాప్‌ల పాత్ర వెలుగు చూడడంతో రవిని సైబర్ క్రైం పోలీసులు మూడు రోజులుగా కస్టడీ లోకి తీసుకుని విచారిస్తున్నారు.

రవి సాగించిన పైరసీ రాకెట్‌లో బెట్టింగ్ యాప్‌ల పాత్ర వుండడంతో సిఐడి రంగంలో దిగింది. రాష్ట్రంలో బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన కేసులను సిఐడి ఏర్పాటు చేసిన సిట్ బృందం విచారిస్తుండడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐ బొమ్మ నిర్వాహకుడు రవి పై నమోదైన కేసుల వివరాలను కోరుతూ సిఐడి అధికారులు సిటీ పోలీసులకు లేఖ రాశారు. ఈ లేఖ అందిన తరువాత పూర్తి వివరాలను పరిశీలిం చి ఐ బొమ్మ రవిపై సిఐడి పోలీసులు వేరుగా కేసు నమోదు చేసే వీలుందని తెలిసింది.

# నైజీరియాలో 230 మంది చిన్నారులు, ఉపాధ్యాయులు కిడ్నాప్

### సాయుధ దుండగుల అకృత్యాలకు చిక్కుతున్న చిన్నారులు

**అబూజా, నవంబరు 22:** నైజీరియాలో సాయుధుల కిడ్నాప్‌ల పరంపర ఆందోళన కలిగిస్తోంది. ఇటీవలే 25 మంది విద్యార్థులను అపహరించుకెళ్లిన దుండగులు తాజాగా 215 మంది చిన్నారులను, 12 మంది ఉపాధ్యాయులను కిడ్నాప్ చేశారు. ఇది వారంలో జరిగిన రెండో అపహరణ కాగా విద్యార్థుల తల్లిదండ్రులంతా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్రమత్తమైన నైజీరియా సర్కారు 47 కళాశాలలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. నైజీరియా క్రైస్తవ సంఘాల సమాఖ్య ప్రకారం నైజర్ రాష్ట్రంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో ఈ అపహరణ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు మాస్కులు ధరించి, తుపాకులు చేత పట్టుకుని



వచ్చి మరీ పిల్లలను కిడ్నాప్ చేశారు. కేవలం విద్యార్థులనే కాకుండా ఉపాధ్యాయులను సైతం అపహరించారు. మొత్తంగా 215 మంది విద్యార్థులను, 12 మంది ఉపాధ్యాయులను కిడ్నాప్ చేశారు. అదృష్టవశాత్తు కొందరు పిల్లలు అపహరణకు గురి కాకుండా తప్పించుకోగలిగారని సీఏఎన్ చైర్మన్ రెవరెండ్ బులుస్ దౌవా యోహన్నా తెలిపారు. 2024 మార్చిలో కదునా రాష్ట్రంలో 200 మందికి పైగా విద్యార్థులను కిడ్నాప్ చేసినప్పటి నుంచి జరిగిన అతిపెద్ద సామూహిక పాఠశాల అపహరణ. ఇది మాత్రమే కాకుండా ఈ వారం మొదట్లో కూడా మరో కిడ్నాప్ జరిగింది. కెబ్బి రాష్ట్రంలోని ఒక బోర్డింగ్ పాఠశాల నుంచి 25 మంది బాలికలను సాయుధులు అపహరించారు. అదే రోజున క్వారా రాష్ట్రంలో ఒక చర్చిపై దాడి చేసి 38 మంది భక్తులను కిడ్నాప్ చేసి వారిని విడుదల చేసేందుకు డబ్బులు అడిగారు. ముఖ్యంగా ఒక్కో భక్తుడికి 100 మిలియన్ నైరా (భారత కరెన్సీ ప్రకారం రూ.61,69,348) చొప్పున డిమాండ్ చేసినట్లు చర్చి అధికారులు తెలిపారు. నైజర్ రాష్ట్ర ప్రభుత్వం ఈ దారుణమైన సంఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. దాడులు జరిగే అవకాశం ఉందని ముందస్తు నిఘా సమాచారం ఉన్నప్పటికీ సెయింట్ మేరీస్ పాఠశాల, బోర్డింగ్ పాఠశాలలను మూసివేయాలనే ప్రభుత్వ ఆదేశాన్ని విస్మరించింది. దీని కారణంగానే విద్యార్థులు, సిబ్బంది అనవసరమైన ప్రమాదానికి గురయ్యారని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. పోలీసులు, సైనిక బలగాలు కిడ్నాప్ అయిన వారిని రక్షించేందుకు సమీపంలోని అడవులలో గాలింపు చర్యలు చేపట్టాయి. నైజీరియాలో భద్రతా సంక్షోభం తీవ్రమవుతున్న నేపథ్యంలో అంతర్జాతీయంగా ఈ దేశంపై ఒత్తిడి పెరుగుతోంది. ముఖ్యంగా క్రిస్టియన్ల హత్యలను అరికట్టడంలో విఫలమైతే వెంటనే సైనిక చర్య తీసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు.

# కాఫర్ డ్యామ్ నిర్మించి సింగూరు ప్రాజెక్టు మరమ్మతు

### ఎన్‌డిఎస్ సూచనల మేరకు కట్ట రివిట్‌మెంట్‌కు మరమ్మతు

### ప్రాజెక్టును సందర్శించిన నిపుణుల కమిటీ

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** కాఫర్‌డ్యామ్ నిర్మాణం చేపట్టి హైదరాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా సింగూరు ప్రాజెక్టు మరమ్మతు చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏడుగురు సభ్యులతో కూడిన నిపుణుల కమిటీ ప్రాథమికంగా ఒక నిర్ణయానికి వచ్చింది. సంగారెడ్డి నీటిపారుదల శాఖ ఎస్‌ఇ పోచమల్లు సమక్షంలో శనివారం సింగూరు ప్రాజెక్టు మర్మమతు కోసం ఏర్పాటు చేసిన కమిటీ సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండంలోని సింగూరు డ్యాం ఆనకట్ట సందర్శించి క్షత్రస్థాయిలోనే మరమ్మతు చేయడానికి అనుసరించాల్సిన విధనాంపై పరిశీలించారు. ఎన్‌డిఎస్‌ఎ సూచనలను ఆచరణలో పెట్టాలని ప్రాజెక్టు కట్ట రివిట్మెంట్ తక్షణమే మరమ్మతులు చేపట్టడానికి టెండర్ ప్రక్రియ మొదలు పెట్టి నైపుణ్యం ఉన్న కాంట్రాక్టరులకు పనులు అప్పగించాలని నిపుణుల కమిటి నిర్ణయానికి వచ్చింది. మంజీరా నదిపై ఉన్న సింగూరు ప్రాజెక్టు ఇటీవల భారీ వర్షాలకు క్లస్టర్ గేట్లతోపాటు రిజర్వాయర్లోని పలు ప్రాంతాల్లో అక్కడక్కడ ధ్వంసమ య్యాయి. సింగూరు ప్రాజెక్టు పునరుద్ధరణ, భవిష్యత్తు ప్రభావాలను అంచనా వేయడానికి ఇంకా పరిశీలన చేయాల్సి ఉందని వారు అభిప్రాయపడ్డారు.

డిసెంబర్ నుంచి సింగూరు రిజర్వాయర్ను ర్వాయర్ను పూర్తిగా ఖాళీ చేయాలనే నిర్ణయం తాగునీటికి ఇబ్బందికరంగా ఉంటుందని భావిస్తున్నారు. వర్షాకాలంలోపు దెబ్బతిన్న కరకట్టులు, గేట్లు, ఇతర భాగాల పునరుద్ధరణ పనులు చేపట్టాలని కమిటీ సూచించింది. ఈ పనులు పూర్తయ్యే వరకు హైదరాబాదు తాగునీరు, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో 66 వేల ఎకరాల సాగునీటికి సమస్యలు తలెత్తకుండా మరోవైపు అందుకు ప్రత్యామ్నాయంగా కాఫర్ డ్యాం నిర్మించి పనులు చేపట్టాలని జల మండలి అధికారులు సూచనలపై క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రాజెక్టు పునరుద్ధరణ పనుల సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేశారు. ప్రాజెక్టు ఆనకట్ట దెబ్బతిన్నదని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారులు రెండేళ్లుగా హెచ్చరి స్తున్నారు.

16 టిఎంసిలకు మించి నీటి నిల్వచేస్తే డ్యాంకు ప్రమాదమని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచిస్తున్నారు. కానీ, నీటిపారుదల, జలమండలి అధికారులు పెడచెవిన పెట్టారు. ప్రస్తుతం వెంటనే మరమ్మతులు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. కాఫర్ డ్యాం నిర్మించి మరమ్మతులు చేపట్టాలని జలమండలి ప్రతిపాదన మరమ్మతు ఖర్చును ఇబ్బడిముబ్బడిగా పెంచుతోందని నిపుణుల కమిటీలోని కొంతమంది వ్యతిరకతను వ్యక్తంచేశారు. ఖర్చు ఎక్కువైనా డ్యాం ఆనకట్ట సమీపంలో ఎలాంటి మరమ్మతు తలెత్తవని జలమండలి అధికారుల వాదనలను నీటి పారుదల శాఖ అధికారులు వ్యతిరేకిస్తున్నారు. కానీ రెండేళ్లపాటు ప్రాజెక్టు ఖాళీగా ఉంటే నిర్దేశితో ప్రాంతాలకు జలాల పంపిణీకి ప్రత్యామ్నాయాలు చేసుకోవాల్సి ఉంటుంది.

Year of Estd. 1999

AGROHA BANK
AGROHA CO-OPERATIVE URBAN BANK LTD.
Opp. High Court, Rikabgunj, Hyderabad – 500002 Ph-040-24511322
E-mail - customercare@agrohabank.com Website - agrohabank.com

Notice to Shareholders: -
Special Notice of Extra Ordinary GENERAL-BODY MEETING

The special Notice is hereby given to the members that Extra -ordinary Special General-Body meeting of the AGROHA CO-OPERATIVE URBAN BANK LIMITED, (T.A. No.1473) will be held on **08.12.2025, Monday at 7.30 P.M.** at **Royalton Hotel, Chirag Ali Lane, Abids, Hyderabad,** to transact the following business:

AGENDA

1. To consider, and approve, the Board Resolution Passed unanimously by board of Directors for considering Amalgamation of Agroha co-operative Urban Bank, Ghansi Bazar with Agrasen co-operative Urban Bank Ltd, Siddiamber Bazar Hyderabad in terms of RBI - RBI/DOR/2020-21/75 Master Direction- DOR.MAM. No.49/09.16.901/2020-21 DATED March,23,2021
2. In terms of section 44A read with section 56 of Banking Regulation Act, 1949, shareholders are required to pass the resolution by two -thirds both in number and value present in the meeting called for the purpose.
3. To authorize the Board of Directors / Chairman/ CEO to submit the scheme of Amalgamation for approval to RBI and Registrar of Co-operative Societies, Govt of Telangana.
4. To authorize the board of Directors, Chairman, CEO to implement the scheme of Amalgamation as approved by RBI.
5. To discuss and approve the swap Ratio for shares of Agroha Bank to Agrasen Bank as 1:1 as offered by Agrasen Bank.
6. To approve appointment of Statutory Auditor for conducting audit of Balance sheet and Profit and Loss account , prepared as at close of business on the date proceeding to the effective Date.
7. Any other subject that may be placed before the General Body Meeting with relation to Process of amalgamation, the consent of the Chair.

(BY ORDERS OF THE BOARD OF DIRECTORS)

Place: Hyderabad
Date : 06/11/2025

Sd/-
(RATAN GUPTA)
Chairman

Note : Shareholders are requested to bring their I D Proofs, for the admission on the Meeting.

MEENAKSHI

